



హైవే మ్యాప్‌లో మార్పులు చేసిన అధికారులు



ఎన్‌హెచ్‌ఏఐ నిర్మాణంపై

వివాదం



ఆర్డీవో కార్యాలయం ఎదుట రాస్తారోకో చేస్తున్న రైతులు (ఫైల్)

- అలైన్‌మెంట్ మార్చడంపై రైతుల ఆగ్రహం
- ఫోర్‌లేన్ హైవే డీపీఆర్‌లో భారీ మార్పులు
- అధికారుల తీరుపై బాధితుల మండిపాటు
- ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధపడుతున్న వైనం

మంచిర్యాల, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) అ ధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలుత రూపొందించిన రూట్ మ్యాప్‌ను పక్కనబెట్టి కొత్తది తయారు చేయడంతో తమకు అన్ని విధాల నష్టం వాటిల్లుతుందని బాధిత రైతులు వాపోతున్నారు. నెలలపాటు సర్వే జరిపి రూపొందించిన ప్లాన్‌ను కాదని మరోచోట నిర్మించతలపెట్టడం వివాదానికి దారితీస్తోంది. జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సంబంధిత శాఖల అధికారులు సర్వే నిర్వహించారు. కాగా ఇప్పటికే రెండు సార్లు అలైన్‌మెంట్ మార్చి వేసిన అధికారులు మూడో రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. దీంతో రైతులకు భూముల రూపంలో తీవ్ర నష్టం జరుగుతుండగా, ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధపడు తున్నారు.

భూముల సేకరణకు..

కొత్త రూట్ మ్యాప్ ప్రకారం లక్షెట్టిపేట నుంచి హాజీపూర్ మండలం ముల్కల్ల వరకు గోదావరికి సమాంతరంగా ఉన్న వ్యవసాయ భూములను సేకరించేందుకు నోటిఫి కేషన్ జారీ చేశారు. ఈ క్రమంలో లక్షెట్టిపేట మండలంలోని మోదెల, ఇటిక్యా ల, పోతప ల్లి, గుళ్లకోట, మిట్టపల్లి, హాజీపూర్ మండ లంలోని పడ్తనపల్లి, కర్ణమామిడి, రాపల్లి, నర్సింగా పూర్, గుడిపేట, ముల్కల, పోచం పాడు, వేంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 500 మంది రైతులు భూములు కోల్పోవలసి వస్తుంది. పై గ్రామాల్లో పోచం పాడు, వేంపల్లి మినహా మిగతా అన్ని గ్రామాల రైతులు తమ పంట చేలను ఇప్పటికే ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద త్యాగం చేశారు. కొద్దో గొప్పో మిగిలిన భూముల్లో పంటలు సాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు.

ఈ క్రమంలో కొత్తగా పుట్టుకొచ్చిన అలైన్ మెంట్ ఆ భూములను కూడా మింగేస్తుండటంతో ఆందోళన చెందుతు న్నారు. కొత్త అలైన్‌మెంట్‌తో తమ వ్యయసాయ భూము లు కోల్పోతున్నామని, ఇదే జరిగితే జీవనం ఎలా సాగించేదని వాపోతు న్నారు. జాతీయ రహ దారి విస్తరణకు మొదట రూ పొందించిన రెండు రూట్ మ్యాప్‌లు ఉండగా, వాటిలో ఒకదానిని ఎంచుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేగాని తమకు అన్నంపెట్టే భూములను ఇవ్వబోమని చెబుతున్నారు.

కేంద్రం నిర్ణయం మేరకు..

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎన్‌హెచ్-63 ను నాలుగు వరుసల రహదారిగా విస్తరించనున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే పేరుతో నిజామాబాద్ జి ల్లా ఆర్మూర్ నుంచి మోర్తాడ్, కుమ్మరిపల్లి, జగిత్యాల, ధర్మపురి, రాయపట్నం, లక్షెట్టిపేట మీదుగా మంచిర్యాల జిల్లా కేంద్రం వరకు నాలుగు వరుసల రహ దారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, రహదా రుల మంత్రిత్వశాఖ భూ సేకరణ కోసం 2023 మార్చి 14న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా దాదాపు 160 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనుండగా జిల్లాలో 36.25 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు జరుగనున్నాయి. రోడ్డు విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పో యేవారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా లెక్కకట్టి ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల తీరుతో..

జాతీయ రహదారి విస్తరణ కోసం వివిధ రకాల సర్వేలు నిర్వహించిన ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు మొదట ఓ రూట్ మ్యాప్‌ను తయారు చేశారు. దాని ప్రకారం జిల్లాలోని గూడెం నుంచి లక్షెట్టిపేట మీదుగా గ్రీన్‌ఫీల్డ్ హై వే నిర్మాణం జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా రహదారి హాజీపూర్ మండలంలోని ముల్కల్ల వద్ద వాగు ఒడ్డు నుంచి నేరుగా మందమర్రి మండలం క్యాతనపల్లి వద్ద కాగజ్‌నగర్-మంచిర్యాల నేషనల్ హైవే 363కి అనుసంధానం చేయాలి. అయితే అధికారులపై ఉన్న ఒత్తిళ్ల కారణంగా కొత్త రూట్ మ్యాప్ తెరపైకి వచ్చింది.

ప్రస్తుతం దాన్ని కూడా పక్కనబెట్టిన అధికారులు ముచ్చటగా మూడో అలైన్‌మెంట్‌ను రూపొందించారు. దీంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే తాము పెద్ద మొత్తంలో భూములు కోల్పోయామని, ఇప్పుడు మిగిలిన భూములను కూడా ప్రభుత్వం తీసుకుంటే ఎలా జీవనం సాగించాలని రైతులు మధనపడుతున్నారు. అధికారుల వైఖరికి నిరసనగా ఇటీవల మంచిర్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు జాతీయ రహదారిపై గంటకు పైగా రాస్తారోకో చేసి, నిరసన తెలిపారు.

జీవనోపాధి లేకుండా చేయొద్దు..

లగిశెట్టి రాజమౌళి, గుడిపేట



అధికారులు మాకు జీవనోపాధి లేకుండా చేయొద్దు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద వ్యవసాయ భూములు కోల్పోయి, కోలుకోలేని దెబ్బతిన్నాం. ఆ భూములకు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో పరిహారం కూడా అందలేదు. ఇప్పుడు అరకొరగా ఉన్న భూములను రహదారి పేరుతో తీసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. మా భూములకు ఎకరా రూ. 80 లక్షల వరకు ఉంది. మార్కెట్ విలువ ప్రకారం రూ. లక్షల పలుకు తోంది. భూ ములకు పరిహారం కింద మూడు రెట్లు ఇస్తామంటున్నారు. ఈ లెక్కన రూ. 20 లక్షలు కూడా రాదు. అధికారులు మా మొర ఆలకించాలి.

ఎవరి ప్రయోజనాల కోసం మార్చారు..

వొడ్నాల శ్యాంసుందర్, మంచిర్యాల



ఒకటే జాతీయ రహదారికి ఎన్ని సార్లు రూట్ మ్యాప్ మారు స్తారు. ఎవరి ప్రయోజనాల కోస మో రైతుల జీవితాలతో ఆడుకోవ డం సమంజసం కాదు. అధికారుల వైఖరివల్ల వందలాది రైతు కుటుంబాలు రోడ్డునపడే అవకాశాలు ఉన్నాయి. 2018 అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి. రైతులకు ఉపాధి కోల్పోకుండా పనులు చేపట్టాలి.

రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 20: సింగరేణి వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిం చాలని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ బలరాంనాయక్‌ను బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. రామగుండం 1, 2 ఏరియాల్లో నూతనంగా నియామకమైన కార్మికుల చేత రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.



ఇఫ్తార్ | 6:28
గురువారం

సహర్ | 4:57
శుక్రవారం

జిల్లా కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

ఏసీసీ, మార్చి 20: రానున్న లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ ఆర్. ప్రకాష్‌ల ఆధ్వర్యంలో కేంద్రభద్రత బలగాలు పాల్గొన్న ఈ ఫ్లాగ్‌మార్చ్ పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు భద్రత బలగాలు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చేంత వరకు నిరంతరం అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

సరిహద్దుల్లో నిరంతరం నిఘా

- మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్



చెక్‌పోస్టు వద్ద వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

కోటపల్లి, మార్చి 20 : తెలంగాణ -మహారాష్ట్ర సరిహద్దులపై నిరంతర నిఘా పెంచడంతో పాటు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్ అన్నారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్‌లతో కలిసి సరిహద్దు ప్రాంతాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద రాకపోకలు సాగిస్తున్న వాహనాలను సిబ్బంది సహాయంతో తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నారం గ్రామంలోని పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి అక్కడి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్‌పోస్టులు కీలక పాత్ర నిర్వహిస్తాయన్నారు. జిల్లాలో చెక్‌పో స్టుల్లో సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా చెక్‌పోస్టుల నిర్వహణ ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఇందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి గొడవలు అల్లర్లులే కుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేలా గ్రామాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. మరో వైపు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌నేపథ్యంలో సరిహద్దులపై హై అలెర్ట్ ప్రకటించారు. కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై రాజేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

చెన్నూరు, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్ సూచించారు. బుధవారం చెన్నూరు మండలంలోని సుందరసాల గ్రామ సమీపంలోని అన్నారం బ్యారేజీ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో చెన్నూరు సీఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో యూనివర్సల్ బ్యాంకు



మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ వినయ్‌కుమార్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 20: ప్రగతి పథంలో యూనివర్సల్ బ్యాంకు ఉందని బ్యాంకు చైర్మన్ వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మంచిర్యాలలోని బ్యాంకులో 45వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ 37.62 లక్షల లాభం వచ్చిందని తెలిపారు మంచిర్యాల , సీసీసీలో ఏటీఎం సౌకర్యం కల్పించామని, సీసీసీ ఎక్స్‌టెన్షన్‌కౌంటర్ బ్రాంచ్‌గా మారిందన్నారు. బ్యాంకు ప్రగతి కోసం సహాయ, సహకారాలు అందిస్తున్న వాటాదారులకు, ఖాతాదా రుల కు, మున్సిపల్ అధికారులకు, బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ప్రజలకు రుణ సదుపాయం కల్పిస్తు వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో మూర్తి, బ్యాంక్ వైస్ చైర్మన్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్‌లు ప్రసాద్‌రావు, రాజలింగు, రత్నం, సుశీల, భాగ్యలక్ష్మి, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పనులు కేటాయించాలి

వేమనపల్లి, మార్చి 20: కూలీలకు పెద్ద సంఖ్యలో పనులు కేటాయించాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో బాపురావు, ఏపీవో సత్యప్రసాద్,ఈసీ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

బెల్లంపల్లి, మార్చి 20: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గెట్‌టూ గెదర్ కార్యక్రమాని నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా లక్ష్మి



బైరం లక్ష్మి

హాజీపూర్, మార్చి 20 : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా ముల్కల గ్రామానికి చెందిన బైరం లక్ష్మి నియ మితులయ్యారు. బుధవారం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు లక్ష్మికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెంట రజిత తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మించాలి

ఏసీసీ, మార్చి 20: మంచిర్యాల-అంతార్గంలను కలుపుతూ గోదావరి నదిపై మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డు వద్దనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. బుధవారం గోదావరి ఒడ్డున నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల - ఆసిఫాబాద్, మహారాష్ట్ర ప్రజలకు అనువుగా ఉండే విధంగా గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలన్నారు. 2018లో తన ప్రతిపాదన మేరకు కేసీఆర్ బ్రిడ్జి నిర్మిస్తామని బహిరంగ సభలో హామీఇవ్వడంతో పాటు అనంతరం రూ. 160 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. సాయిల్ టెస్టు కూడా పూర్తి అయ్యిందని కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో పనులను ఆపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వేరే చోట బ్రిడ్జి కడితే ప్రజలకు అనువుగా ఉండదని తెలిపారు. మంచిర్యాలలోనే బ్రిడ్జి నిర్మించాలని కోరారు. సమావేశంలో గాదె సత్యం, నరేష్, విజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

జైపూర్, మార్చి 20: మండలంలోని ఇందారం ఎక్స్‌రోడ్డు వద్ద బుధవారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ట్రాలీని పట్టుకున్నట్లు జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని నుంచి చెన్నూరు వైపు వెళ్తున్న ట్రాలీని తనిఖీ చేయగా సుమారు 44 క్వింటాళ్ల బియ్యం పట్టుబడ్డాయని చెప్పారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, బియ్యాన్ని అధికారులకు అప్పగించామని తెలిపారు.

ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

ఏసీసీ, మార్చి 20: ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెట్లపై పిచ్చుకలకు గూళ్లను ఏర్పాటు చేశారు. జీవశాస్త్ర ఉపాధ్యా యురాలు మంజుల ఆధ్వర్యంలో పిచ్చుకల మనుగడకు కలుగుతున్న నష్టాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చందు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి అత్యధిక నిధులు

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

ఏసీసీ, మార్చి 20: మంచిర్యాల ఎమ్మెల్యేగా వంద రోజుల సమయంలో నియోజకవర్గానికి రూ. 215 కోట్ల నిధులు తెచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదిన్నర సంవత్సరాలుగా వడ్లు కొనుగోలులో క్వింటాకుకు 10 కిలోల వంతున తరుగు పేరిట కోత విధించి ఆ డబ్బులను రైసుమిల్లర్లు ,ఎమ్మెల్యే, అధికారులు జేబులో వేసుకున్నారన్నారు. ఏడాదికి దాదాపు రూ. 70 కోట్ల వంతున రూ. 700 కోట్లు రైతుల నుంచిలూటీ చేశారన్నారు.తాను ఎమ్మెల్యే అయిన వెంటనే కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో మాట్లాడి ఒక్క గింజ తరుగు పేరిట కోత విధించినా కేసులు నమోదు చేయాలని ఆదేశించానన్నారు. బీఆర్ఎస్ హయంలో లారీలకు,హమాలీలకు, సుతిలికి రైతులు మామూళ్లు ఇవ్వాల్సి వచ్చేదని ప్రస్తుతం ఆ పంచాయతీ లేదని చెప్పారు. రైతుల నుంచి దోపిడీ చేసిన సొమ్ములో నుంచి అధికారులు, రైసుమిల్లర్లు ఎంతెంత తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో 16 టీఎంసీల కంటే తక్కువ నీరుంటే గూడెం లిఫ్ట్ నుంచి నిరివ్వమని అధికారులు చెప్పారని అన్నారు. తాను ఒత్తిడి చేసి 2.1 టీఎంసీ నీరు గూడెం లిఫ్ట్ ద్వారా రైతులకు ఇచ్చిన తర్వాతనే మిగితా అవసరాలకు ఎల్లంపల్లిని నీటిని వాడుకోవాలని పట్టుబట్టి రైతులకు న్యాయం చేశానన్నారు. గూడెం లిఫ్ట్ పైపులైన్‌లు కూడా మరమ్మతులు చేయించి రెండు మోటార్ల ద్వారా నీరందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఆరు గ్యారంటీల అమలు వంటి అనేక హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మంచిర్యాల నియోజకవర్గానికి 16 వేల ఇళ్లు కావాలని మంజూరు చేస్తామన్నారు. ఫిబ్రవరి 29 వరకు పెండింగ్‌లో ఉన్న కరెంటు బిల్లు చెల్లించాలని, ఈ నెల నుంచి అర్హులందరికీ జీరో బిల్లు వస్తుందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పూదరి తిరుపతి, తూముల నరేష్, వేణు, వసుంధర, రాజేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి పలువురి రాజీనామా



బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన లేఖను చూపుతున్న నాయకులు

కోటపల్లి, మార్చి 20: ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేయడంతో ఆయన అనుచరగణం మొత్తం బుధవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బైస ప్రభాకర్, పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ శశిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గుర్రం రాజన్న, మాజీ ఎంపీపీ గట్టగౌడ్, రాజారాం , శెట్‌పల్లి ఎంపీటీసీలు జేక శేఖర్, పుప్పిరెడ్డి మొండక్క, మాజీ సర్పంచులు ముల్కల్ల ఉమ, రాగం రాజక్క, సిద్దం తులసీ, జెల్ల సతీష్, గజ్జెల లస్మక్క, గజ్జెల చందు, పుప్పిరెడ్డి రాంరెడ్డి, మేడ తిరుపతిరెడ్డి, సీమానాయాక్, గుర్రం లక్ష్మి, సల్పాల మదునక్క, మాజీ ఎంపీటీసీ రాగం స్వామితో పాటు పలువురు ఉపసర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు , విద్యార్థి సంఘం నాయకులు మొత్తంగా 56 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 20: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పరి ధిలో పిల్లల ఆరోగ్య స్థితి గతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత కార్యాలయంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్‌లు, సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా పిల్లలు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం సకాలంలో అందించాలన్నారు. 2 సంవత్సరాలలోపు పిల్లలకు అవసరమైన బియ్యం, పప్పులు, గుడ్లు వారి ఇంటింకి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అధికారులు చిన్నయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

తాండూర్, మార్చి 20: మండలంలోని కిష్టంపేట గ్రామంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు బుధవారం పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులు..వర్షం

- రహదారిపై విరిగిపడ్డ చెట్లు - దెబ్బతిన్న పంటలు



గుడిరేవులో నేలవాలిన మొక్కజొన్న పంట



మంచిర్యాల జిల్లా దండేపల్లిలో కురిసిన వడగళ్లు

దండేపల్లి, మార్చి 20: మండలంలో బుధవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో గంట పాటు ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వడగళ్ల వర్షంతో మండలంలో 250 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. వ్యవసాయశాఖ అధికారులు సాయంత్రం అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈదురుగాలుల తీవ్రతకు నెల్కివెంక టాపూర్, చెల్కగూడ గ్రామాల మధ్య ప్రదాన రహదారిపై భారీ వృక్షాలు విరిగి పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపో యాయి. సమాచారం మేరకు దండేపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఎక్స్‌కావేటర్ సాయంతో విరిగిపడ్డ చెట్లును తొలగించారు. మండలంలోని నర్సాపూర్‌లో మేతకు వెళ్లిన మేకల మందపై పిడుగు పడడంతో ఏడు మేకలు మృతి చెందాయి. మండలంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో మేతకు వెళ్లిన మేకల మందపై పిడుగు పడడంతో ఏడు మేకలు అక్కడిక్కడే మృతి చెందాయి. నర్సాపూర్ గ్రామానికి చెందిన పులిశెట్టి శ్రీనివాస్‌కు చెందిన నాలుగు, తోట్ల సత్తయ్యకు చెందిన మూడు మేకలు మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని యాజమానులు కోరుతున్నారు.

జన్నారం: రాంపూర్, తిమ్మాపూర్, తపాలపూర్, రోటిగూడ, మహ్మదాబాద్, చింతగూడ గ్రామాల్లో బుధవారం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం, వడగళ్ల వాన కురిసింది. దీంతో మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. సుమారు 15 ఎకరాల పంట నేలమట్టమైంది. అధికారులు సర్వేచేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిపిఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	పివిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట		పివిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం

21-03-2024న "రజాకార్" చిత్రం విజయోత్సవ కార్యక్రమానికి మహబూబాబాద్ సిటీ లక్ష్మి థియేటర్ ఉదయం 11:00లకు, ఖమ్మం సిటీ ఆదిత్య థియేటర్‌కి సాయంత్రం 06:00లకు ఈ చిత్ర నటీ నటులు అనసూయ గారు, ఇంద్రజ గారు, రాజ్ అర్జున్, బలగం సహదేవ్ తదితరులు మరియు చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి గారు దర్శకుడు యాట సత్యనారాయణ గారు, కెమెరామెన్ రమేష్ రెడ్డి గారు, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో మరియు చిత్ర బృందం విచ్చేయుచున్నారు




సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00
సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45PM
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



'కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

మందమర్రి టౌన్, మార్చి 20: కురుమల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్రంలో కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ శ్రీశైలంయాదవ్ అన్నారు. బొక్కలగుట్ట గాంధారి వనం వద్ద బుధవారం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్య దర్శి మధు, యూత్ అధ్యక్షుడు శ్రీవావాస్, ఉపాధ్యక్షుడు రంజిత్, చంద్ర శేఖర్, ప్రచార కార్యదర్శి సత్యం, కట్ల చంద్రశేఖర్, ప్రకాష్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ నాయకుల వాగ్వాదం

మందమర్రిటౌన్, మార్చి 20 : ఏరియాలోని కేకే ఓసీపీపై బుధవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు, హెచ్‌ఎంఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. ఓసీపీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని విధుల విషయంలో వేధిస్తున్నారని హెచ్‌ఎంఎస్ నాయకులు కేకే ఓసీపీ వద్దకు వెళ్లి అధికారులను అడగగా అక్కడకు చేరుకున్న ఏఐటీయూసీ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు పోలీసులకు సమా చారం అందించారు. పోలీసులు చేరుకుని ఇరు వర్గాలను శాంతింపజేసి వెళ్లగొట్టారు. జీఎం మనోహర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

'హెచ్‌ఎంఎస్ నాయకుల దౌర్జన్యం సరికాదు'

మందమర్రిటౌన్, మార్చి 20 : కేకే ఓసీపీలో పనిచేస్తున్న ఓవర్‌మెన్‌ల విధుల గురించి హెచ్‌ఎంఎస్ నాయకులు ప్రశ్నించడంతో పాటు బెదిరింపు చర్యలకు పాల్పడడం ఏంటని ఏఐటీయూసీ నాయకులు సత్యనారాయణ, కుమారస్వామి అన్నారు. బుధవారం ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు. ఇలాంటి విధానాలను మానుకోవాలని కోరారు

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am
జిపిఎమ్ - మదీనగూడ 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

ముగిసిన పునఃప్రతిష్ఠ పూజలు


పూజలు చేస్తున్న శృంగేరి పీఠాధిపతి పురుషోత్తమ భారతీ మహాస్వామి

నెన్నెల, మార్చి 20: మండల కేంద్రంలోని గంగాధర ఆలయంలో మూడు రోజుల పాటు సాగిన ఆలయ పునఃప్రతిష్ఠ పూజలు బుధవారం ముగిశాయి. శృంగేరి గంగా పీఠాధిపతి పురుషోత్తమ భారతీ మహాస్వామి ప్రత్యేక పూజలతో పంచాయతన నవగ్రహ ఆలయ ధ్వజ శిఖర యంత్ర మూర్తి ప్రతిష్ఠాపన మహోత్సవాలు కన్నుల పండువగా కొనసాగాయి. మూడో రోజు కార్యక్రమాల్లో భాగంగా స్వామీజీ చేతుల మీదుగా మహాకుంభాభిషేకం నిర్వహించారు. బ్రహ్మశ్రీ గట్టు నరహరిశర్మ అవధాని ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల చేత మూడు రోజులు యాగ మహోత్సవం నిర్వహించారు. ఆఖరు రోజున నిత్యపూజాభిషేకార్చన, జపపారాయణ హోమాదులు, గర్తన్యాస, ధాతున్యాస, బీజన్యాస, రత్నాన్యాసాదులు, ధ్వజ, శిఖర, యంత్రమూర్తి ప్రతిష్ఠాపన నిర్వహించారు. అనంతరం స్థానిక హనుమాన్ మందిరంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపనను వైభవంగా చేపట్టారు. కాగా పురాతన గంగాధర దేవాలయానికి కొత్త శోభ వచ్చింది. నెన్నెల వాస్తవ్యులు, ఐఆర్ఎస్ అధికారి భూపతి వెంకటేశ్వర్‌రావు ప్రత్యేక చొరవతో ఆలయ పునర్నిర్మాణం, ప్రతిష్ఠాపన మహోత్సవం సంపూర్ణమైంది. ఊరంతా ఒక్కటై విరాళాలు పోగు చేసి లక్షల రూపాయలు వెచ్చించి గుడికి సరికొత్త రూపు తెచ్చారు. దేవతా మూర్తులను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రమాదానికి కారణమైన ఒకరిపై కేసు నమోదు

హాజీపూర్, మార్చి 20: హాజీపూర్ గ్రామ శివారులోని జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం టాటా ఇంట్రా ట్రాలీ డ్రైవర్ అతి వేగంగా వచ్చి ట్రాలీతో పాటు మరో రెండు వాహనాలను ఢీకొట్టాడు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆవునూరి సత్తయ్య అనే వ్యక్తి ఫిర్యాదుమేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అర్హులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్/మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 20: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని సీసీసీ కార్నర్ వద్ద బుధవారం ఓటు పై అవగాహన ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. సీసీసీ కార్నర్ వద్ద మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. అవగాహన ర్యాలీని సీసీసీ కార్నర్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ప్రారంభించారు. ఇక్కడి నుంచి తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా నస్పూర్ కాలనీ సేవా భవన్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులను చేతబూని దారి పొడవునా ఓటు విలువను తెలియజేస్తూ నినాదాలు చేశారు. మనోరంజన్ సముదాయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. చాలా ఏరియాల్లో ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలింగ్ తక్కువ పోలింగ్ శాతం నమోదు అవుతుం దన్నారు. తక్కువ పోలింగ్ అవుతున్న ప్రాంతాల్లో నస్పూర్ కూడా ఒక్కటి అని చెప్పారు. పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఓటు కూడా మార్పును తీసుకువస్తుందని, మీకు నచ్చిన నాయకుడికి ఓటు వేసి మంచి లీడర్‌ను ఎన్నుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఇళ్లకు వెళ్లగానే మీమీ తల్లిదండ్రులకు ఓటు విలువను తెలియజేప్పాలని కోరారు. వచ్చే ఎన్నికలలో ఓటు హక్కు కచ్చితంగా వినియోగించుకునే విధంగా చెప్పాలని కలెక్టర్ సూచించారు. ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటును స్వేచ్ఛయుత వాతావరణంలో వేయాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ ఒకటవ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్ల జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో వడాల రాములు, స్వీప్ నోడల్ అధికారి రాంచందర్, తహసీల్దార్ శ్రీనివాస్, నస్పూర్, శ్రీరాంపూర్ సీఐలు ఆకుల అశోక్, మోహన్, ఎస్సై రవి కుమార్, మున్సిపల్ కమీషనర్ సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సమత, మున్సిపల్ రెవెన్యూ అధికారి సతీష్, ఆర్ఐ మాంతయ్యతో పాటు మున్సిపల్, రెవెన్యూ, మెప్మా, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

ముఖ్యమంత్రిని కలిసిన జనక్‌ప్రసాద్


ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న జనక్‌ప్రసాద్

మందమర్రిటౌన్, మార్చి 20: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, వికాస్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం చోరీ చేసిన ముఠా అరెస్టు


మాట్లాడుతున్న సీఐ మోహన్

భీమారం, మార్చి 20: ధాన్యం దొంగలించిన ముఠాను అరెస్టు చేశామని శ్రీరాంపూర్ సీఐ మోహన్ తెలిపారు. భీమారం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సీఐ వివరాలను వెల్లడించారు. భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక 33కేవీ సబ్ స్టేషన్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములు రెండు ఉన్నాయి. సివిల్ సప్లైయి గోదాంలో దుర్గా ఇండస్ట్రీస్ దర్శనాల రమేశ్‌కు చెందిన ధాన్యం నిలువ ఉంచారు. ఈ క్రమంలో గతంలో ఇదే గోదాంలో హమాలీగా పనిచేసిన మల్లెత్తుల ప్రశాంత్, దాసరి చంద్రమౌళి, పందుల మధుకర్, గుంతల మధుకర్, మల్లేత్తుల రమేశ్ ఈ నెల 16న రాత్రి 10 గంటలకు గోదాంకు ఉన్న తాళాలు పగులగొట్టి 20 బస్తాలను బయట ఉన్న మిని ట్రాలీలో వేశారు. మరో 50 బస్తాలను గోదాం బయట ఉంచారు. గోదాం వద్ద వెలుతురు కనబడడంతో భీమారం గ్రామానికి చెందిన గోదాం కాపలదారు కొండయ్యకు అనుమానం వచ్చింది. గోదాం వద్దకు రాగా గమనించిన దుండగులు ట్రాలీతో సహా పారిపోయారు. ఈ విషయాన్ని గోదాం యాజమాని దర్శనాల రమేశ్‌కు తెలిపాడు. ఈ నెల 17న ఉదయం యజామని తనిఖీ చేసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎస్సై రాములు నిందితులను గుర్తించి విచారణ చేపట్టగా నేరం ఒప్పుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన రెండు ట్రాలీలు, రూ. 59 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు పంపించామని సీఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్సై రాములును సీఐ అభినందిం చారు. సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తాండూర్, మార్చి 20 : మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతా లైన బెజ్జాల నర్సాపూర్, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామిలు పరిశీలించారు. వారు మాట్లాడుతూ పోలింగ్ సమ యంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని స్థానిక అధికారులకు సూచించారు.

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట గ్రామా ల్లోని పోలింగ్ కేంద్రాలను బుధ వారం ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో బాపురావులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం నర్సరీలను పరిశీలించి మొక్కలను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, పోలీసు అధికారి ఆనంద్‌పాల్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, జాఫర్, సురేష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జైపూర్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పెగడపల్లి, శివ్వారం పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ వనజారెడ్డి ఎస్సై శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏయే సౌకర్యాలు అవసరం ఉన్నాయో, వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేశారా అని పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బీఎల్‌వోలకు సూచించారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

- అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి

భీమిని, మార్చి 20: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మండలంలోని మల్లీడి గ్రామంలో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అమె గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పోషకాహారంతోనే పిలల్లో ఎదుగుదల సరిగ్గా ఉంటుందని, తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే పిల్లలూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల బరువు తగ్గకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణులకు స్వీట్లు, గాజులు, పసుపు, కుంకుమ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేష్, ఆశా నాగుబాయి, అంగన్‌వాడీ టీచర్‌లు మల్లమ్మ, కవిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం సామగ్రి సీజ్ చేసే యత్నం

ఏసీసీ, మార్చి 20: మంచిర్యాల సీనియర సివిల్ జడ్జి ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఫర్నిచర్, కంప్యూటర్‌లు, ప్రింటర్‌లు ఇతర సామగ్రిని సీజ్ చేసేందుకు కోర్టు సిబ్బంది బుధవారం యత్నించారు. వివరాల్లోకి వెళితే కోటపల్లి మండలం పారుపెల్లి గ్రామంలో సర్వే నెంబరు 479, 480లలో 23 ఎకరాల విస్తీర్ణంలో ఐటీడీఏ ఆధ్వర్యం లో మల్బరి ప్లాంటేషన్, బిల్డింగ్ నిర్మాణానికి పట్టాదారు అయిన అజ్మీర బేగం నుంచి అప్పటి నుంచి ఆర్డీవో భూసేకరణ చేపట్టారు. కానీ పట్టాదారుకు నష్టపరిహారం చెల్లించకుండా కాల యాపాన చేస్తున్నందున పట్టాదారు జిల్లాకోర్టు,హైకోర్టుల్లో కేసు వేయడంతో అక్టోబర్ 4న హైకోర్టు మూడు నెలల గడువులోగా పట్టాదారుకు రూ. 2.92 కోట్లు చెల్లించాలని సూచించారు. చెల్లించని పక్షంలో ఆర్డీవో కార్యాలయంలోని ఆస్తులను అటాచ్ చేయడం జరుగుతుందని ఆదేశించారు. ఆరు నెలలు గడిచినా అధికారు లు కోర్టు ఆదేశాలను పాటించకపోవడంతో హైకోర్టు ఆదేశాలను అమలు చేయా లని కోరుతూ మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో కోర్టు సిబ్బంది బుధవారం ఉత్తర్వులను తీసుకుని ఆర్డీవో కార్యాలయం చేరుకుని ఆర్డీవోతో నస్టపరిహారంచెల్లింపుపై సంప్రదింపులు జరిపారు. అయినా ఆర్డీవో నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో కంప్యూటర్ లు, ఫర్నిచర్ జప్తు చేసేందుకు పూనుకుని కోర్టు సీల్ వేస్తూ పరికరాలను ఒక దగ్గరకు చేర్చారు. కలెక్టర్ బదావత్ సంతోష్ బాధితుల తరుపు న్యాయవాదితో మాట్లాడి కొంత గడవు కావాలని కోరడంతో అంగీకరించినట్లు సమాచారం. దీంతో కోర్టు సిబ్బంది ఫర్నిచర్, కంప్యూటర్‌లను ఆర్డీవో కార్యాలయంలో వదిలి వేసి వెనుదిరిగి వెళ్లిపోయారు.


కంప్యూటర్లను సీజ్ చేస్తున్న సిబ్బంది

వరకట్నాలకు ఆదివాసులు దూరం: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

జైనూర్, మార్చి 20: నిత్యజీవితంలో సాగుతున్న వరకట్న దురాచార వ్యవస్థ ఆదివాసుల్లో అసలేలేదని, దానికి మొదటి నుంచే ఆదివాసులు దూరంగా ఉన్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని పార గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉర్వేత కుటుంబం వారి వివాహవేడుల్లో ఎమ్మెల్యే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ ఆదివాసుల్లో వివాహవేడుక ముగిసిన అనంతరం రాత్రి దిమ్సా నృత్యం, ఆటల పాటలతో పండుగ వాతావరణం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మిని గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేస్రాం గోవింద్‌రావ్, మడావి భీంరావ్, ఉయిక రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.


వధూవరులకు కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

కాగజ్‌నగర్, మార్చి 20: కాగజ్‌నగర్ ఆర్ఆర్‌వోకాలనీలో బుధవారం రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అట్టహాసంగా జరిగింది. వేద పండితులు హోమకార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులున్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

గర్భిణులకు సీమంతం


శ్రీమంత కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు

కాగజ్‌నగర్‌టౌన్, మార్చి 20: కాగజ్‌నగర్‌లోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం గర్భిణులకు సీమంతం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో పుష్పలత, రుతుక్లారా, రమాదేవి, త్రివేణి, రాణి, పద్మ, సరస్వతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

భూమిని స్వాధీనపర్చుకోవాలి

కౌటాల, మార్చి 20: మండలంలోని శిర్సా గ్రామ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న మూడుఎకరాల భూమిని స్వాధీన పర్చుకుని ప్రభుత్వభవనాలకు అప్పగించాలని బుధవారం గ్రామస్థులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెం.186లో సిర్పూర్(టి) మండలానికి చెందిన కమలాకర్ గోపాల్‌రావు మూడుఎకరాల భూమిని కబ్జా చేసి ట్రాక్టర్‌తో చదును చేసి శిర్సా గ్రామానికి చెందిన కొంత మందికి గుంటకు రూ.లక్ష చొప్పున విక్రయిస్తున్నాడన్నారు. కాగా ఈ భూమిలో గతంలో ఎప్పుడు కమలాకర్ గోపాల్‌రావు కాస్తు చేయలేదన్నారు. భూకబ్జాను అడ్డుకుని స్థలాన్ని గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవననిర్మాణాలకు అప్పగించా లని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు శంకర్, భీరయ్య, జగ్గయ్య, తిరుపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

చింతలమానేపల్లి, మార్చి 20: మండలంలోని గూడెం గ్రామానికి చెందిన ఓంద్రె రవికాంత్ గుడుంబా విక్రయిస్తు న్నారన్న ముందస్తు సమాచారం మేరకు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రవికాంత్ ఇంటివలో 200లీటర్ల బెల్లం పానకం లభించగా ధ్వంసం చేసి, 5లీటర్ల గుడుంబాను జప్తు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

ఆసిఫాబాద్: జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, ఇల్లు మంజూరు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మహేష్, రాజశేఖర్ కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు బుధవారం వినతిపత్రం అందజేశారు.

-ఆసిఫాబాద్ ప్రభుత్వఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాంద్రెవిశాల్, గణేష్ బుధవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు.

దహెగాం: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కాగజ్‌నగర్ రూరల్‌సీఐ రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని కల్వాడ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలనిసిబ్బందికి సూచించారు.

-మండలంలోని గిరివెల్లిలో బుధవారం పోషణపక్షోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనసూర్య మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, కొర్రలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటే మంచి పోషకాలు లభిస్తాయని అన్నారు.

జైనూర్: మండలకేంద్రంలో బుధవారం ప్రగతి మ్యాక్ చైర్మన్ ఆత్రం నాగోరావ్ అధ్వర్యంలో డాక్టరేట్ పొందిన దాసండ్ల ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ బస్టాండుసమీపంలో మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానసత్రం బుధవారం ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ సత్రాన్ని మూసివేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా హోమం నిర్వహించారు.

-ప్రజలకు సౌకర్యార్థంగా ఉన్న రోడ్డుకు అడ్డుగోడలు పెట్టిన ఎస్పీఎం యాజమాన్యం తీరు సరికాదని ప్రజాఐక్య వేదికసంఘాల నాయకులు తెలిపారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు.

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్‌లో దారుల్ అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నిరుపేదలకు రంజాన్ పండుగ రేషన్ కిట్లను పంపిణీ చేశారు.

రెబ్బెన: నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. బుధవారం ఆయన నేషనల్ హైవే పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే రెసిడెంట్ ఇంజనీర్ అంజాద్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు.

-బెల్లంపల్లి ఏరియాలోని అన్ని విభాగాల ఉద్యోగులకు ఐఎంఈ, పీఎంఈ, వీటీసీ శిక్షణ వివరాలు ఇకపై ఆన్‌లైన్‌లో చేసేందుకు బుధవారం డీజీఎం(ఐటీ) హరిశంకర్ రావు, ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్ పవర్ పాయింట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 20: జిల్లాలో అర్హులైన నిరుద్యోగయువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్‌రమేష్ డిమాండ్‌చేశారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. 2018లో దాదాపుగా 4వేల మంది నిరుద్యోగులు బీసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా అందులోకేవలం 529మందికి మాత్రమే రుణం అందించారని మిగితా వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో పురుషోత్తం, జక్కయ్య, ప్రణయ్, మారుతి, శంకర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పకడ్బందీగా చేయాలి

● రాష్ట్ర అటవీశాఖ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్ భీంరావు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కైలాష్ భీంరావు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 20: అటవీ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర అటవీశాఖ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ కైలాష్‌భీంరావు అన్నారు. ఆసిఫాబాద్ రేంజ్‌పరిధిలో కేంద్ర ప్రభుత్వ నిధులైన 'కంపా' నిధులతో చేసిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. కొన్నిచోట్ల పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ అధికారులు ప్రయత్నాలు చేయాలన్నారు. అభివృద్ధిపనుల్లో ఎటువంటి నాణ్యతలోపాలు లేకుండా చూడాలన్నారు. రేంజ్ పరిధిలో చేసిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రేవాల్, ఎఫ్ఆర్‌వో అప్పల కొండ, డిప్యూటీ రేంజర్ యోగేష్, తదితరులున్నారు.

వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా

ఆసిఫాబాద్ రూరల్/వాంకిడి, మార్చి 20: ఐటీడీఏ వసతిగృహాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని పోస్టుమెట్రిక్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతీలో విద్యాబోధన చేయాలన్నారు. వంటగది, స్టోర్‌రూం, మరుగుదొడ్లను తరుచూ శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం రవుటసంకెపల్లి, మెంగుబాయిగూడ గ్రామాన్ని సందర్శించిగ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. మెంగుబాయిగుడలో మంచినీటి కోసం చేతి పంపు అవసరం ఉందని గ్రామస్థులు పీవోకు వినతిపత్రం అందజేయగా సానుకులంగా స్పందించారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణపనులకు సంబంధించి సంబంధిత ఏఈ నజీమోద్దిన్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈ నయిమోద్దీన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఎండాకాలం.. నిలువ నీడేది?



వాంకిడిలో నిరుపయోగంగా బస్టాండ్ (ఫైల్)



కెరమెరిలో చెట్టుకింద బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

- బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు
- ఎండల తీవ్రతతో ఇబ్బందులు
- చెట్ల కింద, దుకాణాల ఎదుట ప్రయాణికులు

ఆసిఫాబాద్, మార్చి 20: నిత్యం వివిధ పనులపై బస్సుల్లో ప్రయాణాలు సాగించే ప్రజలకు నిలువ నీడ కరువైంది. బస్సుల కోసం వేచి చూడాలనంటే బస్ స్టాండ్‌లు కరువు. దీంతో చెట్లు, హోటల్లే దిక్కవుతున్నాయి. జిల్లాలో మూడు నాలుగు మండలాల్లో తప్ప ఆర్టీసీ బస్టాండ్‌లు ఎక్కడా లేవు. కొన్ని మండలాల్లో చెట్లు, కిరాణ షాపులు, దుకాణాలు, హోటళ్లు, రోడ్లపైనే వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి ఉంది. ఎండాకాలం ఎండల తీవ్రత అధికమవుతున్న పరిస్థితుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఉన్న బస్టాండ్‌లలో కనీస సౌకర్యాలైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక పోవడంతో ఒకటికి రెంటికి ఊపిరి బిగపట్టి ఉండాల్సిన పరిస్థితి.

జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, వాంకిడిలలో బస్టాండులు తిర్యాణి,పెంచికలపేటలలో బస్ షెల్టర్‌లు తప్ప మరెక్కడ ప్రయాణికులు నిలచునేందుకు నిలువ నీడలేదు. వాంకిడి బస్టాండ్ ఉన్నా నిరుపయోగంగా ఉంది. కెరమెరి, సిర్పూర్(యు), జైనూర్, దహెగాం, సిర్పూర్(టి), బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాల్లో బస్టాండ్‌లు లేక పోవడంతో వేసవికాలంలో వేడిమి, వర్షాకాలంలో వర్షానికి, శీతకాలంలో చలికి ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. అందుబాటులో మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతి కల్పించకపోవడంతో ప్రయాణికులు తీవ్రఅవస్థలు ఎదుర్కొంటున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

వాంకిడి మండల కేంద్రంలో బస్టాండ్ ఉన్నప్పటికీ అది కొంతకాలంగా నిరుపయోగంగానే ఉంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చి వెళ్లే వారు దుకాణాల దగ్గర, హోటళ్ల వద్ద బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఈ సమయంలో మూత్రం వచ్చినా.. బహిర్భూమికి వెళ్లాలన్న ఇబ్బంది. జైనూర్ మండలంలో 31వేల వరకు జనాభా ఉంది. ఇక్కడ అధిక శాతం గిరిజనులే. వీరు వివిధ గ్రామాల నుంచి పనుల నిమిత్తం మండల కేంద్రానికి ప్రతిరోజూ వస్తుంటా రు. బస్సుల కోసం వేచి చూసేందుకు బస్టాండ్ లేకపోవడంతో రోడ్డు పక్కన దుకాణాల వద్ద నిలబడాల్సిందే. దీనికి తోడు తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. అధికశాతం గిరిజనులు ఉండే ఈ ప్రాంతంలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బెజ్జూరు, సిర్పూర్(టి), చింతలమానేపల్లి, దహెగాం, కెరమెరి మండలాల్లోనూ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. అక్కడి పరిస్థితులను బట్టి దుకాణాల వద్ద, చెట్ల నీడన, హోటళ్ల వద్ద బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులున్నాయి. ఎండాకాలం కావడంతో పైన ఎండ తీవ్రత, మంచినీటి వసతి లేకపోవడంతో వివిధ పనులపై మండలకేంద్రాలకు వచ్చే మహిళ లు, చిన్నపిల్లలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అంతేకాక మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికుల బాధలు అన్నీ ఇన్నీ కావు. అధికారులు ప్రతి మండలకేంద్రంథలో తాగునీటి, మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతులతో కూడిన బస్టాండ్‌ల నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్‌షెల్టర్‌లు లేక ఇబ్బందులు..

చిరంజీవి, సీపీఐ జిల్లా నాయకుడు



జిల్లాలో బస్‌షెల్టర్‌లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో, ఎండాకాలంలో చెట్ల నీడ కింద బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోంది. బస్‌స్టేజీల వద్ద మంచినీటి వసతిలేదు. దీంతో ప్రజలు మంచినీటికోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాంకిడిలో బస్టాండ్ నిర్మించినప్పటికీ నిరుపయోగంగానే ఉంది. ఆర్టీసీ అధికారులు బస్‌షెల్టర్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు సదుపాయాలు కల్పించాలి.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్‌అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) దీపక్‌తివారి, ఎస్పీ సురేష్‌కుమార్‌తో కలిసి నోడల్‌అధికారులతో ఎన్నికల విధులు, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలనిర్వహణకు ఫ్లయింగ్‌స్క్వాడ్, స్టాటిక్‌సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్ వీడియో పరిశీలన సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎంసీఎంసీ కంట్రోల్ రూం, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతోపాటు అదనపు సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల కార్యకలాపాల్లో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయపార్టీ అభ్యర్థులు ఏజెంట్లకు శిక్షణ అందిస్తామని తెలిపారు. సామగ్రి నిర్వహణలో భాగంగా ఎన్నికలసామగ్రి ఫారాలు, బ్యాలెట్ పత్రాలు, చెరగని ఇంక్, ఇతర ఎన్నికలసామగ్రి సేకరణ, పంపిణీ చేయాలన్నారు. స్వీప్‌లో భాగంగా ప్రణాళికలను ఖరారు చేసే బాధ్యత, సర్వే, ఓటర్ల నమోదును పెంచే మార్గాలను రూపొందించడం ఎన్నికల ముందు, తరువాత స్వీప్ డాక్యుమెంట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లారక్షణ ప్రణాళికలో భాగంగా రోజు వారిగా రక్షణ చర్యల నివేదిక బలగాల కేటాయింపు, శిక్షణ, బస, రవాణా, తదితరాల చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగ ఆవిష్కరణను విజయవంతం చేయండి

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 20: నేడు హైదరాబాద్‌లోని తెలంగాణ సార్వత్రిక పరిషత్‌లో డీడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించే క్రోదినామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లాలోని డీడీఎస్ అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరీష్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర్ వేణుగోపాల్‌రావ్, కమిషనర్ హనుమంతరావ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గ ప్రమాణస్వీకారం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్చకుల ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని డీడీఎస్ అర్చకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, మార్చి 20: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25విద్యా సంవత్సరానికిగాను 6,7,8,9తరగతుల్లో మిగిలిఉన్నసీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల23 దరఖాస్తు చేయడానికి చివరి తేదీ అని త్వరగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన కలెక్టర్



బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

ఆసిఫాబాద్, మార్చి 20: ఉత్తరప్రదేశ్‌లోని బలియా గ్రామానికి చెందిన సంజనచౌబే అనే అమ్మాయి తప్పిపోయి జిల్లాలోని కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి దొరికింది. ఆమెకు సఖీకేంద్రంలో ఆశ్రయం కల్పించి తల్లిదండ్రులకు అప్పగించామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సఖీకేంద్రంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్‌తివారి, సమగ్రగిరిజన అభివృద్ధిసంస్థ ఖుష్బూగుప్తా,ఎస్పీ సురేష్ కుమార్‌తో కలిసిఅమ్మాయి తల్లిదండ్రులకు అప్పగించారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం నిర్వాహకులు మమత, కౌన్సిలర్ సుమలత, శ్రీనిధి, అధికారులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వందశాతం వసూలు చేయాలి

సిర్పూర్(టి), మార్చి 20: ఇంటిపన్ను వందశాతం వసూలు చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు,మరుగుదొడ్ల నిర్మాణాలు, నర్సరీలపెంపకంపై దృష్టి సారించాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాల న్నారు. ఉపాధి హామీపథకంలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ఏపీఎం రాజయ్య, తదితరులు ఉన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

కెరమెరి, మార్చి 20: మండలకేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో బుధవారం కబడ్డీపోటీలను ఎంపీపీ మోతీరాం ప్రారంభించారు. కార్య క్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్, ఎల్లప్ప, దేవ్‌రావ్, ఎల్లప్ప పాల్గొన్నారు.

వడగండ్ల వర్షం.. అపార నష్టం

బెజ్జూరు/చింతలమానేపల్లి/పెంచికలపేట, మార్చి 20: బెజ్జూరు, చింతలమానేపల్లి, పెంచికలపేట మండలాల్లో మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి రైతులు అపారనష్టానికి గురయ్యారు. మండలంలో వడగండ్ల వర్షంతోపాటు ఈదురుగాలులు తోడుకావడంతో ప్రజలు అతలాకుతలమయ్యారు. ముఖ్యంగా రైతులు సాగుచేసిన మిరప, మొక్క జొన్న, జొన్న పంటలు నేలకొరిగాయి. రైతులు సాగు చేసిన మిరపకాయలు ఏరి ఆరపెట్టగా ఒక్కసారిగా వర్షం కురియ డంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు అన్నివిధాల నష్ట పోయారు. ఈదురు గాలులకు పలు చోట్ల కరెంటు తీగలు తెగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

ఎస్పీఎం క్వార్టర్‌లో చోరీ

కాగజ్‌నగర్, మార్చి 20: కాగజ్‌నగర్ న్యూకాలనీలోని సీ క్వార్టర్ 126లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఈ క్వార్టర్లలో నివాసముంటున్న ఎస్పీఎం ఉద్యోగి సతీష్ పని నిమిత్తం బయటకు వెళ్లగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఉన్న తాళాన్ని పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఒక చైన్, నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ శంకరయ్య తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



వాహనాలను తనిఖీని పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ

రెబ్బెన, మార్చి 20: ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరు తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం గోలేటిచెక్ పోస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ఎస్పీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. అనుమతి ఉన్న పత్రాలతో డబ్బును తీసుకెళ్లాలన్నారు. లేనిపక్షంలో సీజ్ చేస్తామన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలన..

రెబ్బెన మండల కేంద్రంలోని పదవతరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

రూ. 5,57,000 పట్టివేత

వాంకిడి, మార్చి 20: మండలకేంద్రంలోని టోల్‌ప్లాజా వద్ద బుధవారం వాహనాలు తనిఖీచేస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న రూ.5,57,000 నగదు పట్టుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కెరమెరి ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన తెలంగే లక్ష్మణ్ రూ.4,90,000, నాగపూర్‌కు చెందిన మరోవ్యక్తి రక్షిత్ రూ.67,000నగదు బస్‌లో తీసుకువస్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నగదుకు ఎలాంటి రశీదులు, ఆధారాలు లేని కారణంగా సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



ఆర్కే5 ఉద్యోగులు అభినందనీయులు



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

శ్రీరాంపూర్, మార్చి 20: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5గని ఉద్యోగులు అభినందనీయులని జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. గని వందశాతం ఉత్పత్తి సాధించిన సందర్భంగా బుధవారం ఆయన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సింగరేణివ్యాప్తంగా ఉన్న 24భూగర్భ గనుల్లో శ్రీరాంపూర్ ఆర్కే5, ఆర్కే6 గనులు మాత్రమే వార్షిక నిర్దేశిత లక్ష్యాన్ని ముందస్తుగా సాధించినట్లు పేర్కొన్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయమన్నారు. మూడేళ్లుగా ఈ రెండు గనులు లక్ష్య సాధనలో ముందంజలో ఉన్నాయన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే మాదిరిగా నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి, ఆర్కే5 గని మేనేజర్ అబ్దుల్‌ఖాదిర్, రక్షణాధికారి శివయ్య, పిట్‌ఇంజనీర్ రాధాకృష్ణ, సంక్షేమాధికారి బి రణదీప్‌గౌడ్ పాల్గొన్నారు.

అధికారికి సన్మానం

కాసిపేట, మార్చి 20: కాసిపేట గనిలో 23సంవత్సరాలు పనిచేసి మేనేజర్‌గా పదోన్నతి పొంది బదిలీపైవెళ్తున్న అల్లావుద్దీన్‌ను గనిపై బుధవారం కార్మికసంఘాల నాయకులు, అధికారులు గజమాలతో సన్మానించారు. గని మేనేజర్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు సహకరించిన కార్మికులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌సెక్రెటరీ దాగంమల్లేష్, చిప్ప నర్సయ్య, మీనుగు లక్ష్మీనారాయణ, ఒడ్నాల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలి

● సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు



బహుమతులు అందజేస్తున్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు

జైపూర్, మార్చి 20 : ఎస్టీపీపీలో రక్షణతో కూడిన విద్యుత్ ఉత్పత్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు పేర్కొన్నారు. బుధవారం సింగరేణి ఆడిటోరి యంలో 53వ జాతీయ రక్షణ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రక్షణ విషయంలో ఏదైనా లోపం కనిపిస్తే వెంటనే పైఅధికారులకు తెలియజేయాలన్నారు. తద్వారా రాబోయేప్రమాదాన్ని నివారించవచ్చన్నారు. ఎస్టీపీపీ జీఎం బసివిరెడ్డి మాట్లాడుతూ ప్లాంటు క్యాపిటల్ ఓవర్‌హాలింగ్‌ను రికార్డుస్థాయిలో 35 రోజుల్లో ఎలాంటి ప్రమాదాలు లేకుండా పూర్తిచేశామన్నారు. ప్రతి సంవత్సరం సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరు రక్షణ నియమాలు పాటించాలన్నారు. అనంతరం పవర్ మేక్‌ఉద్యోగులు లఘు నాటికలు ప్రదర్శించారు. రక్షణఅంశంలో వ్యాస రచన, డ్రాయింగ్, సేఫ్టీస్లోగన్ వంటి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

ఓడిన సంఘాలను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు

మందమర్రిటౌన్, మార్చి 20: సింగరేణిలో ఓడిపోయిన సంఘాలు గనులు, డిపార్టు మెంట్లకు రావద్దని అడ్డుకునేహక్కు ఎవరికీలేదని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం ఏరియాలోని కేకే ఓసీలో పని చేస్తున్న మౌనిక అనే మహిళా ఉద్యోగిని ఓ అధికారి వేధిస్తున్నారని, అడగడానికివెళ్తే గుర్తింపు సంఘం నాయకులు అడ్డుకోవడం సరికాదన్నారు. తాను ఎమ్మెస్సీ పోస్టు గ్రాడ్యుయేట్ అని, ఆమెను తొలగించి బెల్టుసెక్షన్‌లో వేశారని అన్నారు. దీనిపై అసలు కుట్ర ఏంటని అడిగితే గుర్తింపు సంఘం నాయకులు తమపై గొడవపడడం ఏమిటన్నారు. సీతారామయ్య ప్రోత్సలంతోనే రెచ్చిపోతున్నారని అన్నారు. ఓడిపోతే సమస్యలపై అడిగే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ఐఎన్‌టీయూసీకి సంబంధించిన ఓవర్‌మెన్ వేధిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దళిత మహిళా ఉద్యోగికి జరిగిన అన్యాయంపై దళిత సంఘాలు కూడా అధికారులను నిలదీస్తారని పేర్కొన్నారు. గుర్తింపుసంఘం ఆగడాలు మితిమీరిపోతున్నాయని, కార్మికులు వారికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

'డిపెండెంట్స్‌ను ఇబ్బంది పెట్టొద్దు'

శ్రీరాంపూర్, మార్చి 20: సింగరేణి డిపెండెంట్స్‌ను ఇబ్బందులకు గురిచేయవద్దని సీఐటీయూ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంగళ శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. శ్రీరాంపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నేమ్‌రోల్ నుంచి ఇన్‌వాలిడేటెడ్ అయిన కార్మికుడి పేరు తొలగించడానికి 45రోజుల సమయం తీసుకుంటున్నారన్నారు. అంతేకాకుండా పేర్లు, కులం, సర్టిఫికెట్లలో ఏదైనా చిన్న సమస్య ఉన్నా దానిని సరిచేయడానికి సంవత్సరాలు పడుతోందన్నారు.

డాక్యుమెంట్లు తీసుకోవడం, విజిలెన్స్ రిపోర్టు పొందడం వంటి ప్రక్రియల వలన తీవ్ర కాలయాపన జరుగుతోందన్నారు. ఈ తరుణంలో డిపెండెంట్ల కుటుంబం ఓ వైపు వేతనం రాక, మరోవైపు పెన్షన్ పొందక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతోందన్నారు. సరియైన సమయం నిర్ణయించి పనులు త్వరగా జరిగేలా చూడాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు కస్తూరి చంద్రశేఖర్, సుధాకర్, శ్రీనివాస్, బానేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరిలో డ్రైవర్లు, క్లీనర్లు

మందమర్రి టౌన్, మార్చి 20: మందమర్రి ఏరియాలో బొగ్గురవాణా చేసే టిప్పర్ డ్రైవర్లు, క్లీనర్లు వెట్టిచాకిరిలో మగ్గుతున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బోగె ఉపేందర్, ప్రధానకార్యదర్శి మిట్టపల్లి పౌలు పేర్కొన్నారు. బుధవారం మందమర్రిలో వారు మాట్లాడుతూ డ్రైవర్లు, క్లీనర్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ధ్వజమెత్తారు. 24 గంటలు పనిచేయడం ద్వారా అనారోగ్యం భారిన పడుతున్నారని అన్నారు. కోల్ ట్రాన్స్‌పోర్టు విధానాలను ఇప్పటికైనా యాజమాన్యం పరిగణలోకి తీసుకొని డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు పెంచే విధంగా చూడాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని, అవసరమైతే సమ్మె కూడా చేస్తామని వారు హెచ్చరించారు.

అధికారులు ఐఎంఈ, పీఎంఈపై అవగాహన పెంచుకోవాలి

- కార్పొరేట్ ఐటీ డీజీఎం హరిశంకర్

మందమర్రి టౌన్, మార్చి 20: సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన ఐఎంఈ, పీఎంఈ, వీటీసీ శిక్షణ భవిష్యత్‌లో ఆన్‌లైన్ కానుందని, అధికారులకు దీనిపై అవగాహన అవసరమని కార్పోరేట్ ఐటీ డీజీఎం హరిశంకర్ తెలిపారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ ఐఎంఈ, పీఎంఈల తోపాటు వీటీసీ శిక్షణ ఆన్‌లైన్ కానుందన్నారు. దీనిపై అధికారులకు తెలిసి ఉండాలన్నారు. పర్సనల్ డిపార్టుమెంట్‌తోపాటు గనుల రక్షణ, సంక్షేమాధికారులు, వీటీసీ సిబ్బంది అందరికీ విషయం తెలపడం కోసం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీవై మేనేజర్ ఐటీ రేష్మ, నాగదీప, అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

కాసిపేట, మార్చి 20 : మందమర్రి ఏరియా స్టోర్‌లో ఈనెల16న జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడు కర్రెరాజు కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుని న్యాయం చేస్తామని మందమర్రి ఏరియా డిప్యూటీ పర్సనల్ మేనేజర్ మైత్రేయబంధు అన్నారు. మంగళవారం మృతుడి స్వగ్రామం పెర్కపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజు మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుడి భార్యకు సూటబుల్ జాబ్ వచ్చేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కాసిపేట2 గని వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, మందమర్రిఏరియా బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం కార్యవర్గం

శ్రీరాంపూర్, మార్చి 20: సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమసంఘం శ్రీరాంపూర్ ఏరియా సంయుక్త కార్యదర్శిగా శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న కొమ్ము వెంకటేశ్వర్లును, పిట్ అధ్యక్షుడిగా శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న నరేందర్‌ను నియమిస్తూ సంఘం కేంద్ర ముఖ్య కార్యనిర్వహణ కార్యదర్శి పేరం రమేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.